# పెల్లాం బూసమ్మ

రాత్తిరి బువ్వల్దిని పొండుకునే యాలయింది. సలి రోజులు. ఎవురు మటుకు పొండుకోక సేసేదేంది ?

బూసమ్మ మొగుడు బసవయ్య సందేల బువదిని 'ఇది గిప్పుడు రానంటే !' అని ఎల్లినోడు పొండుకునే యాల సానాలెక్క మిగిలిపోయినా మల్లీ తిరిగిరాలా.

బుడ్డిదీపం ఎల్తుర్లో పక్కేసిన మంచమ్మీన, రావణాబ్బెమ్మ పుద్యానకంలో సీతామ్మోరికి మల్లే, అటనే తలొంచు కుక్కూకుని ఇశారపడ్తందది బూసమ్మ.

సందేల తలకు బోసుకుని, కల్లక్కాటిక, మొగాన సుక్క, తల్లో బంతి పూలు, సలవకోక, సలవరెయిక, యియన్నీ ఆయాల సలి ముదరక తలికే సేసి కూకుంది బూసమ్మ.

అప్పుడు పొరుగింటి లచ్మాయి ముక్కుమీన వేలేసుకుని ఏమంది ? 'యిన్యాల బూసమ్మను జూత్తే-యిగ బసవాయి మేం సెప్పిన మాటేం యింటాడూ !' అనంది.

మరి ఎల్లిన మనిసి తిరిగి రాలా !

పొద్దుగూకినాక బసవయ్య యింటికొచ్చి-వొచ్చిన మని సావజానే నిలబడి పోతే-'వుడుకు నీలు పోసుకుందువుదా.' అనంది తను, నవుతా. 'ఆఁ, నే బోసు కుంటాలే—నువ్వట నిలబళ్ళే—కోక తడుసుద్దేవోఁ—' అనంటంటే, యీపు రుద్దింది తను, మెల్దిరిగిన బసవయ్యొళ్ళు గెట్టిగా అదువుతా. బువదింటా, 'సుబ్బయకూతురు మాలచ్చి సందేలనే బంతిపూలు కడతంటే ఎత్తికెల్తాం సెతురా డిందనుకుండా !' అని కూరాల మీనంటే, 'ఆఁ, యీ బోడ్దానికి మొగుడుండా డాడ! అల్ల బక్కదూడ మెల్లో సుట్టటానికా దీనికి పూలూ!' అన్నాడు, ఏదీ మా లచ్చన్నట్టు, 'కొత్తె మంచమ్మీన కూకో యీడ అయిందది వత్తన్నాగాని ' అంది. తను బువదింటం దొబుదొబున కానిత్తా. 'ఆఁ కూకుంటాలే ?' అంటా ఏందో ఎతుకుతుండాడు. 'యాడికన్నా ఎల్తావెట్టా ? మొన్న ననంగా కుప్పెయటం అయితే యింగా బయటి కెల్లాల్చిన పనేందీ? నిన్న రేత్తిరీ పొద్దుబొయ్యొత్తివే.' అంటన్నది తను. 'ఆఁ, అంతేనా ! యిప్పుడ్డానూ' అంటా సల్లగా ఎల్లిపొయ్యాడు బసవయ్య బూసమ్మ నిడిసి.

'గుబులు మడిసి! రానీ యిన్యాల ఏంవున్నా వుంటది.' అనుకుంటా బువదిని

లెగిసి, యాడ సరదాల్సినవి ఆసాడ సరిది, మంచమ్మీనకొచ్చి కూచుంది బూసమ్మ.

'రేత్తిళ్ళు బయట పనేందంటా యీ మడ్సికి? అడ బజార్లో ఎవరుంటారు యీన్ని పలరించటానికి? సలిబుట్టి సత్తంచే! నిన్న రేత్తిరి యాడికెల్లాడో! కూకునికూకుని నిదరొచ్చే. పొద్దుబొయ్యొచ్చి పొడుకుండాడు గావాల - నిదర మయికంలో ఏం తెల్సుద్దీ - అందికే యీ మడిసింజూత్తే రగిలేది. యియ్యాల అట్టగాదులే.'

సల్లగా తలగడకింద అద్దాందీసి సూసుకుంటా ఆలోసిత్తా పొండుకుంది...

పదాలు పాడా లనిపిచ్చింది బూసమ్మకు, లచ్మా యన్న మాటలు గేపితి కొచ్చి. యింటికప్పుకల్లి సూసింది బూసమ్మ. యీనాదోళ్ళ నాటకంలో సెంచు లచ్మి అగుపించింది బూసమ్మకు. 'సెట్టూలెక్కగలవా నరహరి పుట్టాలెక్కగలవా నరహరి'—లెగిసి నిటారుగా కూకుంది బూసమ్మ, మంత్రకట్టుమీన లెగిసి నోరికి మల్లే...... 'నిన్న లచ్మాయి ఏమందీ?' 'తూసిత్తకార్తి సచ్చినోళ్ళూ పొద్దు వాలిందంటే చరి, సెంబుల్దీసుకు తయారుగుంటారు సోమాదికాడ.' అనంది. యిమానికం రెక్కలమీన కూకున్నట్టయింది బూసమ్మకు. పానందీసి యీ మడ్సికి - ఆడకేం గుబులు మల్ల లేదు గందా... సోమాదికాడి కెల్లావంటే కాడిరుగద్దని నిన్న రత్తయ్య కూతుర్ని బొత్తుండాడు—ఏవిటికో...

లెగిసి సల్లగా తలుపుదెరిసి సూసింది బూసమ్మ. ఎన్నెల తెల్లగావుంది. ...రత్తయ్యింటో సడిసప్పిళ్ళేదు...'రత్తయ్య కూతురింటో వుండదా?'... ఎనిక్కి దిరిగి సూసింది బూసమ్మ. కాలీమంచం అగుపించింది. మళ్ళీ ముంగలకు సూసింది బూసమ్మ, శాసవిడుత్తా. వూరెలపల సోమాదికాడ సెట్టుకింద దిబ్బల మీన, ఎవురో సేతులు గలిపి ఎగుత్తుండట్టు—గలకుమంది బూసమ్మకు - యిక ఆడగూతురు బూసమ్మ నిల్సుద్దా—యిల్లు తాలం ఎయదు, దార్లో ఒంటరాడ గూతుర్ని నిలేత్తారని తెలవదు, కుక్కలు బయ్ మంటయ్యనిపీదు, సల్లని ఎన్నెట్లో తాసుపావులు యంత్రపేత లెదురొత్తయ్యని లెక్కలేదు, - బయిన అలివేలు మంగతాయారుకు మల్లే ఎల్లి సోమాది దిబ్బలమీన సెట్టుకింద ఎలిసి నిలిసింది బూసమ్మ, బుసలిడుత్తా. దిబ్బమీన దిబ్బదిగువన, పొదలసె టున పొదల లోతన, సెట్టసాటున సెట్టమీనల, సుడిగుండాల్దిప్పి ఎదికి సూసింది బూసమ్మ. బసవయ్య కాన్రాడు. రత్తయ్య కూతురు కాన్రాదు... యిగ అటనే బూవిం కొరిగింది బూసమ్మ, గుండు దగిల్న దూడ బాతుకుమల్లే.

అట్టాటి సలి - వొనుకు పుట్టిచ్చుద్ది ఎవురికయినా. లెగిసి కూకుంది బూసమ్మ వొనుకుతా. తెల్లటి సేలల్లో నల్లటికుప్పలు-ఆం, ఏం దదీ!-

కాత్తె లెక్కనే బసవయ్య సేనూ పంటకుప్పా ఉండయి. పంటకుప్ప కెదురుంగా సేనుగెట్టుమీన ఎవురో ముసుగేసు కూర్కునుండారు.

'ఎన్నెట్టో సేలగెట్టుమీన దెయ్యాలు కూకునుంటయ్యా ?'

ఆ కూకుండ యిగ్గిహం తలకాడ ఏందో సిన్నసుప్పాకు మళ్లే ఎలుగుతుండని.

'ఏందబ్బా యిదీ–!'

గాలివాల్న ఏదో తుపుక్కుమనిపిచ్చింది బూసమ్మకు.

'సుట్టకాలత్తా కూకుండాడు ఆడ ఎవుడో - ఎవుడో ఏందీ అట్ట తుబుక్కున వూసేది' - పిట్టకు మళ్లే లెగిసెల్లి ఇగ్గిహం ఎనకవాలింది బూసమ్మ - 'యిదిగో-?' అంటా యిగ ఆట్టనే నిలబడిపోయింది మాట సాక్క.

'ఆయ్–?' మంటా పల్టీగొట్టి సిలబడ్డాడు బసవయ్య, బూసమ్మను జూసి బేజారయిపోతా.

'ఏందీపనీ ?' అడిగేసింది బూసమ్మ.

'యుద్దెం'-అన్నాడు బసవయ్య.

'చివం బెరిగిం దెట్టా ?' అంది బూసమ్మ.

'దొంగలు–' అన్నాడు బసవయ్య.

'పొడిశారా ?' రగిలింది బూసమ్మకు.

'గిరాకి గదంటే' సెబుతున్నాడు బసవయ్య.

'గిరాకేందీ-?' పానీలే సెపుమంది బూసమ్మ.

'వొడ్డు–' సెబుతున్నాడు బసవయ్య.

'వొడ్డేందీ ?' ఏందీ సెప్పే దంది బూసమ్మ.

'యుద్దెంలో వొడ్డుకరిగే లెక్కన కూడుదింటావెట్టా—' దబదిబ మన్నాడు బసవయ్య.

'అయితే నూ అనేదేందీ ?' అంది బూసమ్మ.

'పంట మాలావుపంట పండే - కుప్పసూద్దా మనొత్తిని -' అంటన్నాడు బసవయ్య.'

'వొచ్చి అటనే కూకుండావేం ?' అంది.

'నువొత్తావని వోడు కలగన్నాడూ !' అన్నాడు.

'ఎల్దాం పద.'

'కాదన్నానా.'

బూసమ్మ పెనివిటి బసవయతో యిల్లు సుకంగా సేరింది.

*